**అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో**

ప్రియ ధార్మిక క్రైస్తవ మరియు ముస్లిమ్ సోదరులారా!

ప్రపంచంలో యేసును విశ్వసించే అతిపెద్ద వర్గాలు రెండు. క్రైస్తవులు మరియు ముస్లిములు. ఈ విషయం కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు. ఎందుకంటే ముస్లిములు (ఈసా. అ. సం) యేసును విశ్వసిస్తారన్న వాస్తవం చాలామంది క్రైస్తవులకు తెలియదు కనుక.

**వాస్తవం ఏమిటంటే :** మర్యం కుమారుడయిన (ఈసా. అ. సం) యేసును ముస్లిములు విశ్వసిస్తారు.

1. ఏ ముస్లిమ్ అయినా (ఈసా. అ. సం) యేసును ప్రవక్తగా విశ్వసించనంత వరకు పరిపూర్ణ ముస్లిమ్ కాజాలడు.

2. యేసు (ఈసా. అ. సం)ను ప్రవక్తగాను ఇంకా మసీహ్ (మెస్సయ్యా) గాను విశ్వసించడం తప్పనిసరి అని బోధించే క్రైస్తవయేతర ఏకైక ధర్మం ఇస్లాం.

3. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే 114 అధ్యాయాలు గల ఖుర్‌ఆన్ గ్రంథంలో 19వ అధ్యాయము యేసు గారి తల్లి "మర్యమ్" పేరుతో ఉంది.

4. ఖుర్‌ఆన్‌లో యేసు వారి పేరు 25 సార్లు ప్రస్తావించబడింది.

5. ఖుర్‌ఆన్‌లో మర్యమ్ (అ.సం) పేరు 32 సార్లు ప్రస్తావించబడింది.

## 1. ముస్లిమ్ మరియు క్రైస్తవులు విశ్వసించే కొన్ని సమాంతర విషయాలు.

1. క్రైస్తవులు మరియు ముస్లిములు దైవాన్ని, దైవ గ్రంథాలను, దైవ ప్రవక్తలను మరియు మరణం తర్వాత రాబోయే పరలోక జీవితాన్ని విశ్వసిస్తారు.

2. అల్లాహ్ (యెహోవా) యేసును పురుష ప్రమేయం లేకుండా కన్య అయిన మర్యమ్ (అ.సం) గర్భము నుండి పుట్టించాడని విశ్వాసం కలిగియున్నారు.

3. అల్లాహ్ (యెహోవా)ను ప్రార్థించుట ద్వారా యేసు అనేక అద్భుతాలు చేసేవారని విశ్వసిస్తారు.

4. యేసు అల్లాహ్ (యెహోవా)ను ప్రార్థించుట ద్వారా మృతులను సైతం లేపారని విశ్వసిస్తారు.

5. యేసు రెండవ రాకడ ఉందని ముస్లిములు మరియు క్రైస్తవులు విశ్వాసం కలిగియున్నారు.

**క్రైస్తవ్యం మరియు ఇస్లాంలోని సమాంతర విషయాల వైపు ఖుర్ఆన్ ఆహ్వానిస్తుంది.**

గ్రంథ ప్రజలారా మీకూ (క్రైస్తవులకి) మాకూ (ముస్లిములకు) ఏకమైన ఒక విషయం వైపునకు రండి.

**(ఖుర్ఆన్ 3 : 64)**

**గమనించవలసిన విషయం ఏమిటంటే సమాంతర విషయాలు బైబిలు మరియు ఖుర్ఆన్‌లో ఉన్న విషయాలే కాని ముస్లిమ్ మరియు క్రైస్తవులలో ఉన్న సమాంతర విషయాలు కాదు.**

ఎందుకంటే ఉదాహరణకు కొన్ని సందర్భాలలో కొందరి గురించి వారు కలిగి ఉన్న విశ్వాసాలు వారి గ్రంథాలు బోధించే విశ్వాసాలు అయ్యి ఉండవచ్చు. లేదా గ్రంథానికి వ్యతిరేకంగా కూడా ఉండవచ్చు. అలాగే క్రైస్తవులు కలిగి ఉన్న విశ్వాసాలు బైబిలులో ఉన్న విశ్వాసాలే అవ్వచ్చు కాకపోవచ్చు. అందుకనే సమాంతర విషయాలు బైబిలులో మరియు ఖుర్ఆన్‌లో ఉన్నవి పరిశీలిస్తున్నాము.

**ఉదా :**

1. క్రైస్తవ్యం మరియు ఇస్లామ్‌లో దైవ భావన.
2. యేసు పట్ల కలిగి ఉండవలసిన విశ్వాసము.
3. పాపము దాని పరిహారము

❖ **పాపమును గురించి యదార్ధ అవగాహన**

❖ **పాప పరిహారం ఏమిటి?**

4. మానవుడు జన్మతా: పాపాన్ని కలిగి ఉన్నాడా?
5. యేసు మరణించకుండా సజీవముగా ఆరోహణ అయ్యారు. (శరీరంతో పైకి ఎత్తుకోబడ్డారు)
6. ముహమ్మద్ ప్రవక్త(స) పట్ల కలిగి ఉండవలసిన విశ్వాసము అవస్యమా??

## 2. ఖుర్‌ఆన్ మరియు బైబిలులో ఉన్న దైవ భావన.

### ఖుర్‌ఆన్ ప్రకారం:

వాస్తవముగా మీ ప్రభువు అల్లాహ్‌యే ఆయన ఆకాశాలను భూమిని ఆరు దినాలలో సృష్టించాడు.
**(ఖుర్‌ఆన్ 7 : 54)**

యేలయనగా ఆరు దినములు యెహోవా భూమ్యాకాశాలను సృజించి యేడవదినమున పని మాని విశ్రమించెనని చెప్పుము. **(నిర్గమ 31 :17)**

**గమనిక :** ఖుర్‌ఆన్ 7:54 ప్రకారం అల్లాహ్‌యే సృష్టికర్త అని ముస్లిములు విశ్వసిస్తున్నారు.

బైబిలు నిర్గమ 31:17 ప్రకారం యెహోవాయే సృష్టికర్త అని క్రైస్తవులు విశ్వసిస్తున్నారు.

వాస్తవముగా అసలు దేవుడు ఎవరు? అల్లాహ్‌నా? యెహోవానా? సోదరులారా సృష్టికర్త అయిన అల్లాహ్‌నే బైబిలు పరిభాషలో యెహోవాగా కనిపిస్తుంది.

**ఉదా :** దాహం తీర్చే నీటిని తెలుగులో నీరు అని, ఇంగ్లీషులో వాటర్ అని, ఉర్దూలో పానీ అని అంటారు. భాషలు వేరైనా పదాల అర్థం ఒక్కటే.

## I. దేవుడు ఒక్కడా? లేక అనేకులా?

### ఖుర్ఆన్ ప్రకారం అల్లాహ్ సందేశం.

నేనే అల్లాహ్‌ను నేను తప్ప మరొక దేవుడు లేడు. కనుక నీవు నాకు మాత్రమే దాస్యంచెయ్యి.

**(ఖుర్ఆన్ 20 : 12-14)**

అల్లాహ్-ఆయన తప్ప ఆరాధ్యదైవం ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. **(ఖుర్ఆన్ 2 : 255)**

ఇలా చెప్పెయ్యి : ఆయన అల్లాహ్ అద్వితీయుడు (ఒకే ఒక్క దైవం రెండు కాని వాడు).

**(ఖుర్ఆన్ 112 : 1)**

**ఖుర్‌ఆన్ ప్రకారం దైవ ప్రవక్తల సందేశం.**

**ఈసా (అ.సం) యేసు ప్రవక్త ప్రజలకు ఇచ్చిన సందేశం.**

“నేను మీ ప్రభువు అల్లాహ్ నుండి మీ వద్దకు సూచనను తీసుకువచ్చాను. కనుక అల్లాహ్‌కు భయపడండి. నన్ను అనుసరించండి. అల్లాహ్ నాకూ ప్రభువే, మీకూ ప్రభువే కనుక మీరు అల్లాహ్ దాస్యాన్నే చెయ్యండి. ఇదే ఋజుమార్గం.” **(ఖుర్‌ఆన్ 3 :50,51)**

**(మూసా (అ.సం) మోషే ప్రవక్త ప్రజలకు ఇచ్చిన సందేశం.**

ప్రజలారా! మీ దేవుడు కేవలం ఒక్క అల్లాహ్ మాత్రమే. ఆయన తప్ప మరొక దేవుడు లేనేలేడు.

**(ఖుర్‌ఆన్ 20 : 98)**

**దైవ ప్రవక్తలందరూ ప్రజలకు ఇచ్చిన సందేశం.**

మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింప జేశాము. అతని (ఆ ప్రవక్త) ద్వారా అందరికీ ఇలా

హెచ్చరిక చేశాము: అల్లాహ్‌ను ఆరాధించండి. మిథ్యా దైవాల ఆరాధనకు దూరంగా ఉండండి.

**(ఖుర్‌ఆన్ 16 : 36)**

**బైబిలు ప్రకారం యెహోవా సందేశం.**

యెహోవానగు నేనే గదా! నేను తప్ప వేరొక దేవుడు లేడు... దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు.

**(యెషయా 45 : 21,23)**

యెహోవా ఇలా చెబుతున్నాడు: నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. **(నిర్గమ 20 : 3)**

యెహోవానగు నేనే సమస్తమును జరిగించు వాడను. నేనొకడనే ఆకాశమును విశాలపరిచినవాడను, నేనే భూమిని పరిచినవాడను. **(యెషయా 44 : 24)**

**బైబిలు ప్రకారం దైవ ప్రవక్తలు ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని పరిశీలించండి.**

**మోషే-మూసా(అ) ప్రవక్త ఇచ్చిన సందేశం:**

ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. **(ద్వితి 6:4)**

### దావూద్ (అ) - దావీదు ప్రవక్త ఇచ్చిన సందేశం:

కాబట్టి దేవా యెహోవా, నీవు అత్యంతమైన ఘనతగల వాడవు, నీవంటి దేవుడొకడును లేడు. మేము వినిన దానినంతటిని బట్టి చూడగా నీవు తప్ప దేవుడెవడును లేడు. **(2వ సమూయేలు 7:22)**

### సొలోమోను-సులైమాన్(అ) ప్రవక్త ఇచ్చిన సందేశం:

యెహోవా, మేము మా చెవులతో వినినదంతయు నిజము, నీవంటి వాడెవడును లేడు. నీవు తప్ప మరి ఏ దేవుడును లేడు. **(1వ దిన 17 : 20)**

కొరహు కుమారులు ఇచ్చిన సందేశం:

ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నాడు. మరణము వరకు ఆయన మనలను నడిపించును.

**(కీర్తన 48 : 14)**

### నెహెమ్యా ప్రవక్త సాక్ష్యం:

నీవే, అద్వితీయుడవైన యెహోవా **(నెహెమ్యా 9 : 6)**

సోదరులారా! ఖుర్ఆన్ మరియు బైబిలు ప్రకారం ప్రవక్తలందరూ మానవాళికి ఇచ్చిన ఏకమైన సందేశం

అల్లాహ్ (యెహోవా) ఒక్కడే, ఆయన అద్వితీయుడు (ఒకే ఒక్క దైవం రెండు కాని వాడని). ఆయన తప్ప మరొక దేవుడు లేనే లేడని చెప్పారు. గమనించాలి!

## యేసు క్రీస్తు ఇచ్చిన సందేశం పరిశీలించండి:

అందుకు యేసు - ప్రధానమైనది ఏదనగా - ఓ ఇశ్రాయేలూ, వినుము; మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. **(మార్కు 12 : 29)**

నన్ను సత్పురుషుడని ఎలా చెప్పుచున్నావు? దేవుడు ఒక్కడే. (యేసు ఇచ్చిన సందేశం: దేవుడు ఒక్కడే)

**(మార్కు 10 : 18)**

భూమి మీద ఎవనికైనను తండ్రీ (దేవుడు) అని పేరు పెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రీ (దేవుడు) ఆయన పరలోకమందున్నాడు. **(మత్తయి 23 : 9)**

**గమనిక :** ఆది నుండి పంపబడిన దైవ ప్రవక్తలు ప్రజలకు ఏ సందేశ మయితే ఇచ్చారో, అదే సందేశాన్ని యేసు కూడా ప్రజలకు ఇచ్చారు. అల్లాహ్ (యెహోవా) ఒక్కడే దేవుడని, ఆయన తప్ప వేరొక దేవుడు లేడని,

దేవుని గురించి క్రొత్త సందేశం ఏమీ ఇవ్వలేదు.

అంతే కాదు (యెహోవా) అల్లాహ్ మనకే కాదు యేసుకు కూడా దేవుడే అని పై వాక్యాలలో యేసు క్రీస్తే సాక్ష్యమిచ్చారు.

**యేసు ఆరోహణ తరువాత శిష్యులు కలిగి ఉన్న విశ్వాసం ఏమిటో పరిశీలించండి:**

దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. అలాగు నమ్ముట మంచిదే; దయ్యములును (కూడా) నమ్మి వణుకుచున్నవి. వ్యర్థుడా, క్రియలులేని విశ్వాసము నిష్ఫలము. **(యాకోబు 2 : 19)**

**పౌలు కలిగియున్న మరియు ప్రకటించిన విశ్వాసము:**

అందరికి తండ్రియైన దేవుడు (యెహోవా) ఒక్కడే. **(ఎఫెసీ 4 : 6)**

దేవుడు (యెహోవా) యూదులకు మాత్రమే దేవుడా? అన్యజనులకు దేవుడు కాడా? అవును. అన్యజనులకును దేవుడే. దేవుడు (యెహోవా) ఒకడే గనుక. **(రోమా 3 : 29)**

లోకమందు విగ్రహము వట్టిదనియు, ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము.

**(1వ కొరింథీ 8 :4-6)**

దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే. ఆయన క్రీస్తు యేసను నరుడు.

**(1తిమోతి 2 : 5)**

**గమనిక : యేసు యొక్క శిష్యుడు యాకోబు మరియు అపోస్తలుడైన పౌలు ఇంత స్పష్టంగా యెహోవా సందేశాన్ని, సకల ప్రవక్తలు, యేసుక్రీస్తు ఇచ్చిన సందేశాన్ని ధృవీకరిస్తూ యెహోవా (అల్లాహ్) ఒక్కడే దేవుడని, ఆయన తప్ప వేరొక దేవుడు లేనే లేడనే సందేశాన్ని ఇస్తున్నప్పటికీ ఈనాడు కొందరు క్రైస్తవులు యెహోవాతో పాటు, యేసును, పరిశుద్ధాత్మను దేవుళ్లుగా చేసుకుని నమ్మటం ఎంత వరకు సమంజసము???**

## II. సృష్టించే వాడు దేవుడా? సృష్టింపబడిన వాడు దేవుడా?

### ఖుర్ఆన్ ప్రకారం:

అల్లాహ్ ప్రతి వస్తువును సృష్టించాడు. ఆయనకు ప్రతి వస్తువు గురించీ తెలుసు. ఆయనే అల్లాహ్, మీ ప్రభువు. ఆయన తప్ప మరొక దేవుడు లేడు.

**(ఖుర్ఆన్ 6 : 101,102)**

యథార్థం ఏమిటంటే ఆకాశాలను, భూమినీ ఆరు రోజులలో సృష్టించి తరువాత రాజ్యపీఠాన్ని అలంకరించి సృష్టి వ్యవహారాలను నడుపుతూ ఉన్న అల్లాహ్‌యే మీ ప్రభువు. **(ఖుర్ఆన్ 10:3)**

సృష్టించేవాడూ, అసలు ఏమీ సృష్టించని వాడూ ఉభయులూ సమానులేనా? మీరు ఈ మాత్రం అర్థం చేసుకోలేరా? **(ఖుర్ఆన్ 16 : 17)**

### బైబిలు ప్రకారం:

ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు; ఆయన భూమిని కలుగజేసి దాన్ని సిద్ధపరచి స్థిరపరచెను. **(యెషయా 45 : 18)**

**యేసుక్రీస్తు ఆ అల్లాహ్ (యెహోవా)ను స్తుతిస్తూ ఇలా మొరపెట్టారు:**

తండ్రీ (యెహోవా) ఆకాశమునకును భూమికిని ప్రభువా,... **(మత్తయి 11 : 25)**

భూమ్యాకాశములను వాటిలో ఉన్న సమస్తాన్నీ సృష్టించి ఆ తర్వాత సృష్టి వ్యవహారాలను నడిపే (యెహోవా) అల్లాహ్ యే దేవుడని, సృష్టింపబడినది మరియు పుట్టేది ఏదీ దేవుడు కాదని గ్రంథాలు స్పష్టంగా బోధిస్తున్నాయి.

**III. పుట్టించేవాడు దేవుడా? పుట్టించబడిన వాడు దేవుడా?**

**ఖుర్ఆన్ ప్రకారం:**

అల్లాహ్ ప్రతి వస్తువును పుట్టించాడు.

**(ఖుర్ఆన్ 6 : 101)**

మాతృగర్భాలలో మీ రూపాలను తన ఇష్టానుసారంగా తీర్చిదిద్దేది అల్లాహ్‌యే. **(ఖుర్ఆన్ 3 : 6)**

కన్య అయిన మర్యమ్‌కు ఎలాంటి పురుష ప్రమేయం లేకుండా యేసుక్రీస్తును అల్లాహ్ పుట్టించాడు.

**(ఖుర్ఆన్ 3 : 47)**

## బైబిలు ప్రకారం:

భూమిని కలుగజేసినవాడను నేనే దానిమీదనున్న నరులను నేనే సృజించితిని. **(యెషయా 45 : 12)**

నేను యెహోవాను, సర్వ శరీరులకు దేవుడను.

**(యిర్మీయా 32 : 27)**

అతని (దావీదు) సంతానము నుండి దేవుడు (యెహోవా) (మీకా 5:2 ప్రకారం) తన వాగ్దానము చొప్పున ఇశ్రాయేలు కొరకు రక్షకుడగు యేసును పుట్టించెను. **(అపొస్తలు 13 : 23)**

గమనిక : **పుట్టించేవాడే దేవుడు అన్నది వాస్తవం. అయితే పుట్టిన యేసు దేవుడన్నది ఎంతవరకు వాస్తవమో? గమనించాలి!**

## IV. ప్రార్థించేవాడు దేవుడా? ప్రార్థించబడే వాడు దేవుడా?

### ఖుర్ఆన్ సందేశం:

నేనే అల్లాహ్‌ను, నేను తప్ప మరొక దేవుడు లేడు. కనుక నీవు నాకు దాస్యం చెయ్యి. **(ఖుర్ఆన్20 :14)**

అల్లాహ్ నాకూ(యేసుకు) ప్రభువే, మీకూ ప్రభువే. కనుక మీరంతా ఆయన్నే ఆరాధించండి. ఇదే ఋజుమార్గం. **(ఖుర్ఆన్ 3 : 51)**

### బైబిలు సందేశం:

**యెహోవాకు మాత్రమే ప్రార్థించాలని యేసుక్రీస్తు బోధించారు.**

యేసు – నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్లి తలుపువేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థనచేయుము; అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును. **(మత్తయి6 :6)**

**యేసు స్వయంగా యెహోవాను మాత్రమే ప్రార్థించారు.**

ఆయన (యేసు) పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్య ప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను. **(మార్కు 1:35)**

ఆ దినములయందు ఆయన(యేసు) ప్రార్థన చేయుటకు కొండకు వెళ్లి, దేవుని (యెహోవాను) ప్రార్థించుట యందు రాత్రి గడిపెను. **(లూకా 6 : 12)**

**అద్భుతాలు చేసినప్పుడు యేసు ఎవరిని ప్రార్థించారు?**

యేసు కన్నులు పైకెత్తి - తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. **(యోహాను 11 : 41)**

**కష్టకాలంలో యేసు ఎవరినీ ప్రార్థించారు?**

యేసు కొంత దూరము వెళ్లి, సాగిలపడి - నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను. **(మత్తయి 26 : 39)**

**గమనిక : యేసు మరియు ఆయన శిష్యులు**

**(యెహోవా) అల్లాహ్‌ను మాత్రమే ప్రార్థించారు. కాబట్టి ప్రార్థించబడిన యెహోవా(అల్లాహ్)యే దేవుడన్నది స్పష్టమైంది.**

**మరి యేసు ఎవరు? యేసును ఏమని విశ్వసించాలి?** అనే విషయాన్ని ఖుర్‌ఆన్ మరియు బైబిలు వెలుగులో పేజి నెం. 22 నుండి వివరించడం జరిగింది.

ఇంత స్పష్టంగా అల్లాహ్ (యెహోవా) ఒక్కడే దేవుడని, ఆయన తప్ప వేరొక దేవుడు లేనే లేడని, ఆయనను మాత్రమే ఆరాధించాలని ఆధారాలు ఉన్నప్పటికీ కొందరు క్రైస్తవులు దేవుడు త్రిత్వమని, త్రియేకమని ఎందుకు విశ్వసిస్తున్నారు?

## V. త్రిత్వం గురించి బైబిల్లో ఉన్నదా?

నీవే, అద్వితీయుడవైన యెహోవా,...

**(నెహెమ్యా 9 : 6)**

అందుకు యేసు – ప్రధానమైనది ఏదనగా – ఓ ఇశ్రాయేలూ, వినుము; మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. **(మార్కు 12 : 29)**

"మన ప్రభువు" అంటే యేసుకు కూడా (అల్లాహ్) యెహోవాయే ప్రభువు. మనందరికీ కూడా (అల్లాహ్) యెహోవాయే ప్రభువు.

దేవుడు ముగ్గురని గాని, దేవుడు త్రిత్వమై ఉన్నాడనిగాని, దేవుడు త్రియేకమై ఉన్నాడనిగాని పూర్తి బైబిలులో ఎక్కడా కూడా వ్రాయబడి లేదు.

ఆలోచించవలసిన విషయం ఏమిటంటే! సమాజంలోని కొంతమంది క్రైస్తవులలో త్రిత్వ భావన ఎలా వచ్చింది?

**యేసు ముందుగానే తెలియజేశారు.**

గోదుమల మధ్య గురుగులు విత్తబడతాయి. గురుగులు దుష్టుని సంబంధులు. వాటిని విత్తువాడు సాతాను. **(మత్తయి 13 : 24,25,39)**

**"పరలోక రాజ్యము, తన, పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను. గురుగులు**

**దుష్టుని సంబంధులు. వాటిని విత్తిన శత్రువు అపవాది.”**

**(మత్తయి 13 : 24,25,39)**

**గోధుమలు = యేసు చెప్పే వాఖ్యాలు.**
**గురుగులు = సాతాను ప్రేరణ ద్వారా ప్రజలలో కలిగిన విశ్వాసాలు.**

**నోట్ :** మానవాళి బహిరంగ శత్రువు అయిన సాతాను బైబిలులో లేని త్రిత్వ విశ్వాసాన్ని క్రైస్తవులలో కల్పించాడు. వాస్తవానికి బైబిలు ప్రకారం దేవుడు ఒక్కడే ఆయన అద్వితీయుడు. అద్వితీయుడు అన్న పదం గురించి నేటి క్రైస్తవులు బాగా తెలుసుకొని ఉంటే బైబిలులో లేని త్రిత్వ సిద్ధాంతం కల్పించబడిందని అర్థమయ్యేది.

**అద్వితీయుడు = ఒకే ఒక్కడు.**
**ద్వితీయుడు = రెండవ వాడు.**
**త్రితీయుడు = మూడవ వాడు.**

అయితే బైబిలులో దేవుడిని అధ్వితీయుడు అని ఉంది. త్రితీయమని (త్రిత్వము) లేదు.

## VI. త్రిత్వ భావన గురించి ఖుర్‌ఆన్ ఇచ్చే సందేశం

అల్లాహ్ ముగ్గురిలో ఒకడు అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినవారు. వాస్తవమేమిటంటే దేవుడు ఒక్కడే మరొక దేవుడు లేడు.

**(ఖుర్‌ఆన్ 5 : 73)**

'ముగ్గురు' అని అనకండి. ఇలా అనటం మాని వెయ్యండి. ఇది మీకే శ్రేయస్కరం. అల్లాహ్ ఒక్కడే దేవుడు. **(ఖుర్‌ఆన్ 4 : 171)**

**నోట్ :** బైబిలు మరియు ఇస్లామ్ ప్రకారం దేవుడు ఒక్కడే, ఆయన అద్వితీయుడు, ఆ ఒక్క దేవుడు తప్ప వేరొక దేవుడు లేడు. ఆయన అందరికంటే గొప్పవాడు. ఆ దేవుడినే ఏలీ, ఏలోయీ అని యేసు పిలిచినట్లుగా **మార్కు సువార్త 15 : 35, మత్తయి సువార్త 27 : 46** చూడవచ్చు. మరియు ఆదేవుడినే ఖుర్‌ఆన్ గ్రంథములో 'అల్లాహ్' అని ఉంది.

## 3. యేసును ఏమని విశ్వసించాలి?

### I. ఖుర్‌ఆన్ ప్రకారం:

గ్రంథ ప్రజలారా (క్రైస్తవులారా)! మీ ధర్మ విషయాలలో అతిగా ప్రవర్తించకండి. అల్లాహ్‌కు సత్యం తప్ప వేరే విషయాన్ని ఆపాదించకండి. మసీహ్, (మెస్సీయ) మర్యమ్ కుమారుడైన ఈసా (యేసు) అల్లాహ్ పంపిన ఒక ప్రవక్త. **(ఖుర్‌ఆన్ 4 : 171)**

మర్యమ్ కుమారుడు అయిన మసీహ్ (మెస్సీయ) ఒక ప్రవక్త తప్ప మరేమీ కాదు. **(ఖుర్‌ఆన్ 5 : 75)**

### II. బైబిలు ప్రకారం:

**I. యేసును గూర్చి ఆనాటి ప్రజలు ఏమని సాక్ష్యమిచ్చారు?**

జన సమూహము - ఈయన గలిలయులోని నజరేతువాడగు “ప్రవక్తయైన యేసు” అని చెప్పిరి. **(మత్తయి 21 : 11)**

**II. చూపును పొందిన ఆ గ్రుడ్డివాడు యేసును గురించి ఏమని సాక్ష్యమిచ్చాడు?**

కాబట్టి వారు మరల ఆ గ్రుడ్డివానితో అతడు నీ కన్నులు తెరిచినందుకు నీవతనిగూర్చి ఏమను కొనుచున్నావని యడుగగా వాడు– "ఆయన ఒక ప్రవక్త" అనెను. **(యోహాను 9 : 17)**

**III. యేసును గురించి సమరయ స్త్రీ ఏమని సాక్ష్యమిచ్చింది?**

"అప్పుడు ఆ స్త్రీ–అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను." **(యోహాను 4 :19)**

**IV. యేసు తన గురించి తాను ఏమని ప్రకటించు కున్నారు?**

"అయితే "యేసు–ప్రవక్త" తన దేశములోను, తన ఇంటను తప్ప, మరి ఎక్కడైనను ఘనహీనుడు కాడని వారితో చెప్పెను." **(మత్తయి 13 : 57)**

## V. యేసును గూర్చి పౌలు ఏమని విశ్వసించాడు? మరియు ఏమని ప్రకటించాడు?

నేను మీకు ప్రచురము చేయు యేసే క్రీస్తయి యున్నాడనియు లేఖనములలో నుండి దృష్టాంతముల నెత్తి విప్పి చెప్పుచు, వారితో మూడు విశ్రాంతి దినములు తర్కించుచుండెను. **(అపో 17 : 3)**

పౌలు వాక్యము బోధించుట యందు ఆతురత గలవాడై, యేసే క్రీస్తని యూదులకు దృఢముగా సాక్ష్యమిచ్చుచుండెను. **(అపో 18 : 5)**

**యేసును గురించి ఇదే విశ్వాసాన్ని ముస్లిములు కూడా కలిగి ఉన్నారు.**

## VI. శిష్యుడైన యోహాను యేసును గురించి ఏమని ప్రకటించాడు?

యేసే క్రీస్తుయియున్నాడని నమ్ము ప్రతి వాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు. **(1యోహాను 5 : 1)**

యేసు, క్రీస్తు కాడని చెప్పు వాడు తప్ప ఎవడ బద్ధికుడు. **(1యోహాను 2 : 22)**

**గమనిక : యోహాను శిష్యుడు బోధించిన ప్రకారం ప్రవక్త అయిన యేసు క్రీస్తును తన స్థానము నుండి పెంచినా లేక తగ్గించినా అతడు అబద్ధికుడే.**

## యేసు అనేక అద్భుతాలు చేశారు కాబట్టి యేసు దేవుడా?

యేసు అనేక అద్భుతాలు చేశారు. పుట్టు గ్రుడ్డి వారికి చూపును కలుగజేశారు, కుష్టురోగులకు స్వస్థత కలుగజేశారు, చనిపోయిన వారిని తిరిగి లేపారు. ఇవన్నీ (యెహోవా) అల్లాహ్‌ను ప్రార్థించడం ద్వారా చేశారనేది వాస్తవం.

సమస్త లోకాలకు ప్రభువైన అల్లాహ్ (యెహోవా) యేసును మెసయ్య (మసీహ్)గా నియమించాడు.

“మసీహ్” అనే పదము మసా అనే పదం నుండి వచ్చింది. మసా అంటే స్పర్శించుట. “మసీహ్” అంటే స్పర్శించుట ద్వారా స్వస్థత కలుగజేసేవాడు.

మసీహ్‌నే మెసయ్యా అని, గ్రీకు భాషలో క్రైస్ట్ అని, తెలుగు భాషలో క్రీస్తు అని, అభిషిక్తుడు అని అనడం జరిగింది.

సువార్త ప్రకటించుట కొరకు దేవుడు యేసును అభిషేకించెను. (మెసయ్యగా నియమించెను)

**(లూకా 4 : 18)**

దేవుడు (అల్లాహ్/యెహోవా) యేసును మెసయ్య (మసీహ్)గా అంటే స్వస్థత కలుగజేసేవానిగా ఎందుకు నియమించాడంటే!

దేవుడు, యేసు చేత అద్భుతములను, మహత్కార్య ములను, సూచక క్రియలను ప్రజల మధ్య చేయించి, యేసును మెప్పు పొందిన వానిగా దేవుడు ప్రజలకు కనబరిచెను. **(అపో 2 : 22)**

యేసు ఈ అద్భుతముల ద్వారా ప్రజలలో మెప్పు పొంది ప్రజలను తన వైపు ఆకర్షించి వారికి దేవుని గూర్చిన సువార్త ప్రకటించాలని దేవుడు యేసును మెసయ్యగా(స్వస్థత కలుగజేసే వానిగా) నియమించాడు.

కేవలం యేసు మాత్రమే కాక  అనేక మంది ప్రవక్తలు కూడాను అనేకమైన అద్భుతాలు, మహత్కార్యములు, సూచక క్రియలు చేసి ప్రజలను ఆకర్షించి సువార్త ప్రకటించారు. మృతులను సయితం లేపిన ప్రవక్తలు బైబిలు గ్రంథములో ఉన్నారు.

**ఉదాహరణకు :**

1. మోషే నిర్జీవమైన కర్రకు ప్రాణం పోసి సజీవమైన పాముగా మార్చెను.

1. యెహోవా ఏలీయా చేసిన ప్రార్థన ఆలకించి ఆ చిన్నవానికి ప్రాణము మరల రానిచ్చినప్పుడు వాడు బ్రతికెను. **(1వ రాజులు 17 : 22)**

2. ఏలిషా శల్యములకు తగిలినప్పుడు అది తిరిగి బ్రతికి కాళ్ళు మోపి నిలిచెను. **(2వ రాజులు13 : 21)**

**ఏలిషా చేసిన కొన్ని అద్భుతములు**

1. మరణించిన బాలుణ్ణి తిరిగి లేపారు.

**(2వ రాజులు 4 : 32-35)**

2. కుష్టురోగికి స్వస్థత కలిగించారు.

**(2వ రాజులు 5 : 10-14)**

3. విష ఆహారాన్ని విషం లేనిదిగా చేశారు.

**(2వ రాజులు 4 : 39)**

4. 20 రొట్టెలను 100 మందికి తినిపించినా ఇంకా రొట్టెలు మిగిలెను. **(2వ రాజులు 4 : 42,43)**

3. యెహెజ్కేలు లోయలో పడి ఉన్న లెక్కింపశక్యము కాని ఎండిపోయిన ఎముకలను ఆజ్ఞాపించగా అవి సజీవులై లేచి లెక్కింప శక్యముకాని మహా సైన్యమై నిలిచిరి. **(యెహెజ్కేలు 37 : 1-10)**

యేసువారు చనిపోయిన లాజరును దేవునిని ప్రార్థించి లేపారు.

...యేసు చూచి కలవర పడి ఆత్మలో మూలుగుచూ... లాజరు విషయమై కన్నీటి ప్రార్ధన చేసెను.

**(యోహాను 11 : 33-44)**

లాజరు లేచిన తరువాత యేసు కన్నులు పైకెత్తి తండ్రీ! (దేవుడా!) నీవు నా మనవి వినినందున నీకు

కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును.

**(యోహాను 11 : 41,42)**

## యేసు చేత స్వస్థత పొందిన వారు యేసును ఏమని విశ్వసించారు?

వారు మరలా ఆ గ్రుడ్డివానితో అతడు (యేసు) నీ కన్నులు తెలిరిచినందుకు నీవు యేసును గూర్చి ఏమనుకున్నావని అడగగా ఆ గ్రుడ్డి వాడు – ఆయన (యేసు) ఒక "ప్రవక్త" అని అనెను. **(యోహాను 9: 17)**

యేసు చేసిన అద్భుతములను తమ కళ్ళారా చూసిన ఆనాటి ప్రజలు యేసును ఏమని విశ్వసించారో తెలుసా?

ఆయన ఒక "ప్రవక్త" అని విశ్వసించారు. కావాలంటే క్రింద వాక్యం చూడండి.

ఆ మనుష్యులు యేసు చేసిన సూచక క్రియను చూచి – నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని చెప్పుకొనిరి. **(యోహాను 6 : 14)**

ఈ విధంగా యేసు మరియు అనేక మంది ప్రవక్తలు దేవున్ని ప్రార్థించి అద్భుతాలు చేసారే గాని ఏ ప్రవక్త కూడాను తనంతట తానుగా ఏ అద్భుతము చేయలేదు.

ఈ సకల అద్భుతములు ప్రవక్తల ద్వారా చేయించిన (అల్లాహు అక్బర్) అల్లాహ్ అందరికంటే గొప్ప వాడు.

అద్భుతాలు చేసిన కారణంగా యేసును దేవుడిగా ఎవరైనా విశ్వసిస్తే అద్భుతములు చేసిన ఇతర ప్రవక్తలను కూడా దేవునిగా విశ్వసించవలసి ఉంటుంది.

వాస్తవానికి అద్భుతములు చేసిన వారు దేవుళ్ళు కాదు కానీ, అద్భుతములు చేయించిన వాడే దేవుడు (అల్లాహ్/ యెహోవా).

## ఎవరి విశ్వాసము సరైనది?

**A.** యేసు ప్రవక్తా కాడు. క్రీస్తు కూడా కాడని తిరస్కరించే యూదులదా? లేక...

**B.** యేసు దేవుడని, దేవునిలో భాగమని విశ్వసించే క్రైస్తవులదా? లేక...

**C.** ఖుర్ఆన్ మరియు బైబిల్లో ఉన్న విధంగా ఈసా(అ.సం) – యేసును ప్రవక్తగా ఇంకా, క్రీస్తుగా విశ్వసించే ముస్లిములదా?

## ఖుర్ఆన్ మరియు బైబిలు ప్రకారం

**A.** యేసును ప్రవక్తగా మరియు క్రీస్తుగా నమ్మక తిరస్కరించిన యూదులు పాపాత్ములయ్యారు.

**B.** యేసు తనను తాను ప్రవక్తగా, బోధకుడిగా ప్రకటించుకున్నప్పటికీ యేసునే దేవుడిగా చేసి కొందరు క్రైస్తవులు ఘోర పాపానికి గురయ్యి యెహోవాకు రోషం తెప్పించే పాపం చేస్తున్నారు.

**C.** యేసును వాక్యానుసారంగా క్రీస్తు అనబడిన మెస్సీయగా, దైవ ప్రవక్తగా, విశ్వసించిన ముస్లిములు మాత్రమే పాపములేనివారై నిజ విశ్వాసంలో ఉన్నారు.

**నోట్ :** యేసు పట్ల ఎలాంటి విశ్వాసం కలిగి ఉండమని వాక్యం బోధిస్తుందో ఆ విశ్వాసం యొక్క స్థానాన్ని తగ్గించినా లేక పెంచినా అది అవిశ్వాసం అనబడు తుంది. నిత్య నరకానికి తీసుకువెళుతుంది.

**ఉదాహరణ :** ఒక వ్యక్తికి కలిగిన రోగానికి వైద్యుడు ఎంత మోతాదులో ఔషధం ఇస్తే అంతవరకు మాత్రమే వాడాలి. మోతాదుకి మించి వాడితే వికటిస్తుంది.

విశ్వాస మూలము కానిది ఏదో, అది పాపము.

**(రోమా 14 : 23)**

పాపము వలన వచ్చు జీతము మరణము.

**(రోమా 6 : 23)**

అందుకే ఖుర్‌ఆన్ ద్వారా దేవుడు స్పష్టంగా ఇలా ప్రకటిస్తున్నాడు:

మర్యమ్ కుమారుడైన మసీహ్‌యే అల్లాహ్ అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. వాస్తవానికి మసీహ్ (యేసు) ఇలా అన్నాడు: ఇస్రాయీలు వంశీయులారా! అల్లాహ్‌కు దాస్యం చెయ్యండి. ఆయన నాకూ ప్రభువే మీకూ ప్రభువే. ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా చేసేవారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషిద్ధం చేశాడు. వారి నివాసం నరకం. అటువంటి దుర్మార్గు లకు సహాయం అందించే వాడెవడూ లేడు. **(ఖుర్‌ఆన్ 5 : 72)**

## III. యేసు దేవుని కుమారుడా?

### ఇస్లాం ప్రకారం :

1. అల్లాహ్‌కు ఎవ్వరూ సంతానం లేరు. అల్లాహ్ కూడా ఎవరికీ సంతానమూ కాదు. **(ఖుర్ఆన్ 112:3)**

2. "అల్లాహ్ పరిశుద్ధుడు. ఆయనకు ఒక కుమారుడు ఉన్నాడనే విషయానికి అతీతుడు." **(ఖుర్ఆన్ 4 :171)**

### బైబిలు ప్రకారం :

బైబిలులో దేవుని కుమారుడు అన్న పదం సర్వసాధారణంగా అనేక మందిని ఉద్దేశించి వాడబడినది.

యూదులు సర్వసాధారణంగా దేవుడిని "తండ్రి" అని, దాసుణ్ణి "కుమారుడు" అని పిలిచేవారు.

... దేవుడు ఒక్కడే మాకు "తండ్రి".

**(యోహాను 8 :41)**

**దేవుని కుమారుడు అంటే బైబిలు పరిభాషలో దేవునికి ఇష్టుడు, ఇష్టమైనవాడు, దాసుడు అని అర్థం వస్తుంది.**

శాస్త్రులును, పెద్దలును, ప్రధాన యాజకులును, ఆయనను(యేసును) అపహసించుచు... ఇలా అంటున్నారు:

వాడు(యేసు) దేవునియందు విశ్వాసముంచెను, నేను దేవుని "కుమారుడనని" చెప్పెను, గనుక ఆయనకిష్టుడైతే ఆయన(దేవుడు) ఇప్పుడు వానిని(యేసుని) తప్పించునని చెప్పిరి. **(మత్తయి 27 : 43)**

కేవలం యేసు మాత్రమే దేవుని కుమారుడు (దేవునికిష్టుడు) కాదు, చాలామంది దేవుని కుమారులు (దేవునికిష్టులు) ఉన్నారు.

**1. ఎఫ్రాయిము దేవుని జేష్ఠ కుమారుడు :**

"ఇశ్రాయేలునకు నకు తండ్రిని కానా? ఎఫ్రాయిము నా జేష్ఠ కుమారుడు కాడా?" **(యిర్మీయా 31 : 9)**

**2. ఇశ్రాయేలు కూడా దేవుని జేష్ఠకుమారుడు :**

ఇశ్రాయేలు నా "కుమారుడు", నా జేష్ఠ పుత్రుడు. **(నిర్గమ 4 :22)**

**దేవుని కుమారుడు అనే పదానికి సరైన అర్థం తెలియాలంటే క్రింది వాక్యాలను చదవండి.**

దేవుని ఆత్మచేత ఎందరు నడిపించబడుదురో వారందరు దేవుని కుమారులైయుందురు.

**(రోమా 8 : 14)**

సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని "కుమారులనబడుదురు". **(మత్తయి 5 : 9)**

దేవునికి కుమారులు ఎవ్వరూ లేరు. **కుమారులు అనబడిన**వారు మాత్రమే ఉన్నారు.

లేఖనం ప్రకారం **యేసు దేవుని కుమారుడు అని అనబడినవాడు మాత్రమే,** కాని దేవునికి జన్మించిన కుమారుడు కాదు.

ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అని పేరు పెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.

**(లూకా 1 : 31,32)**

**గమనిక:** పై వాక్యముల ప్రకారముగా ఎఫ్రాయిమును, ఇశ్రాయేలును, యేసును, మరియు దేవుని ఆత్మచే నడిపించబడే వారందరినీ దేవుని దాసులు, దేవుని ఇష్టులు అనే ఉద్దేశ్యంతోనే, దేవుని కుమారులు అని అనబడ్డారు. అంతే కానీ వాస్తవంగా దేవునికి కుమారులుగాని, కుమార్తెలు గానీ ఎవ్వరూలేరు.

## నిత్య జీవానికి అర్హులు ఎవరు?

### యేసే స్వయముగా చెప్పారు :

అద్వితీయ సత్య దేవుడవైన నిన్ను (యెహోవా)ను, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము.

**(యోహాను 17 : 3)**

పై వాక్యము ప్రకారం (అల్లాహ్) యెహోవాను ఒకే ఒక్క దేవునిగా మరియు యేసును క్రీస్తుగా నమ్మటం ద్వారానే నిత్య జీవము లభిస్తుందని యేసే స్వయంగా, స్పష్టంగా చెప్పారు.

## 4. పాపం, దాని పరిహారము

**పాప పరిహారము అనే విషయాన్ని అర్థం చేసుకోవాలంటే,** ముందుగా పాపము అంటే ఏమిటి? దేనిని పాపము అని అంటారు? పాపాలలో ఎన్నిరకాల పాపాలున్నాయి? పాపానికి పరిహారం ఏమిటి? అనే విషయాలను అర్థం చేసుకోవడం ఎంతయినా అవసరం.

I. పాపము అని దేనిని అంటారు?

II. పాపాలు ఎన్ని రకాలు?

III. పాపపరిహారం ఎలా జరుగుతుంది?

ఈ విషయాలను అర్థం చేసుకోవడానికి ఒక్కొక్క అంశాన్ని పరిశీలిద్దాము.

### I. పాపము అని దేనిని అంటారు?

సకల దుర్నీతియు పాపము. **(1యోహాను 5 : 17)**

ఆజ్ఞాతిక్రమమే పాపము. **(1యోహాను 3:4)**

“కాబట్టి ప్రజలు మోషే యొద్దకు వచ్చి మేము యెహోవాకును నీకును విరోధముగా మాట్లాడి పాపాము చేసితిమి”. **(సంఖ్యా 21 : 7)**

"...వారు గర్వించి నీ ఆజ్ఞలకు లోబడక నీ విధుల విషయములో పాపులై నిన్ను తిరస్కరించి తమ మనస్సును కఠినపరచుకొని నీ మాట వినకపోయిరి".

**(నెహెమ్యా 9 : 29)**

## II. పాపాలు ఎన్ని రకాలు?

### 1. గొప్ప పాపము (షిర్క్)

నిశ్చయముగా అల్లాహ్‌తో సాటి కల్పించడం ఘోరమైన పాపాము. **(ఖుర్ఆన్ 31 : 13)**

ఇశ్రాయేలు ప్రజలు దేవునికి బదులుగా ఆవు దూడను చేసుకొని పూజించి గొప్ప పాపాము చేసితిరి.

**(నిర్గమ 32 : 1-6,30)**

### 2. మరణకరమైన పాపము

నరుని చావగొట్టినవానికి నిశ్చయముగా మరణశిక్ష విధింపవలెను. **(నిర్గమ 21 : 12)**

శకునము చెప్పు దానిని బ్రతకనీయకూడదు.

మృగ సంయోగము చేయు ప్రతివాడు నిశ్చయముగా మరణశిక్ష నొందవలెను. **(నిర్గమ 22 : 18,19)**

అన్యాయముగా ఎవరైనా ఒక మానవుడిని చంపితే దానికిగాను హంతకుని మాత్రమే మరణ శిక్ష విధించాలి. **(ఖుర్ఆన్ 2 : 178)**

## 3. మరణకరం కాని పాపము.

**మొదటిది :** గొప్ప పాపము (దైవేతరుల ఆరాధన) చేయడం.

**రెండవది :** మరణకరమైన పాపాలు ఇవి కాకుండా మిగిలిన పాపాలన్నీ మరణకరం కాని పాపాలే.

**ఉదా :** దొంగతనము చేయుట, అబద్ధమాడుట..

**(మత్తయి 18 :15)(లూకా 17 :3,4)(1వ తిమోతి 5 :20)**

ఈ వాక్యాలలో పాపము చేయువాడిని గద్దించాలి అని ఉంది. మరణ శిక్ష లేదు.

పూర్తి బైబిలుని పరిశీలించి చదివితే ఎక్కడ కూడాను గొప్ప పాపము (దైవేతరుల ఆరాధన) కొరకు మరణకరమైన పాపముల కొరకు పరిహారముగా దేవుడు బలి కోరినట్లుగా గాని, ఎవరైనా ఆ పాపాల పరిహారంగా బలి అర్పించినట్లుగా గాని ఒక్క ఆధారము కూడాను లేదు.

పొరపాటుగా జరిగిన కొన్ని అతిక్రమాలకు (మరణకరం కానటువంటి పాపాలకు) పరిహారముగా పశ్చాత్తాపముతో కూడిన బలిని దేవుడు కోరినట్లుగా లేవియా కాండములో కొన్ని వాక్యాలు కనిపిస్తాయి.

**ఉదాహరణకు : (లేవియా 4:2,22,27)**

ఈ వాక్యాలలో పొరపాటుగా చేసిన పాపాల పరిహారము కొరకు గొఱ్ఱెలను, మేకలను బలిగా ఇవ్వమని ఉంది.

అక్కడి పరిస్థితులను పరిశీలించినట్లయితే ఆ ప్రజల యొక్క సంపద గొఱ్ఱెలు. కాబట్టి వాటిని పరిహార బలిగా ఇవ్వమని కోరటం జరిగింది.

లేదండి మీరు తప్పుగా చెబుతున్నారు. అక్కడ ఉద్దేశము సంపద కాదు. గొఱ్ఱెలో రక్తము అని ఎవరైనా అపోహ పడి వాదిస్తే.

**ఈ క్రింది వాక్యాన్ని పరిశీలించండి.**

రెండు తెల్ల గువ్వలైనను, రెండు పావురపు పిల్లలైనను తనకు దొరకని ఎడల పాపము చేసినవాడు తూమెడు

గోధుమ పిండిలో పదవ వంతును పాపపరిహారార్థ బలి రూపముగా తేవలెను. అది పాపపరిహారార్థ బలి కనుక దాని మీద నూనె పోయవలదు. **(లేవియా 5:11,12)**

పాప పరిహారానికి రక్తంతో ఏమాత్రం సంబంధం లేకుండానే గోధుమ పిండి పాపపరిహారార్థ బలిగా యోగ్యమైనదని ఈ వాక్యములో చూడగలము.

**పాపపరిహారానికి రక్తం అవసరం లేదని స్పష్టంగా తెలిసింది.**

## III. పాపపరిహారం ఎలా జరుగుతుంది?

**మానవుడు చేసిన పాపాలు ఎలా క్షమించబడతాయి? అనే ప్రశ్నకు ఖుర్ఆన్ మరియు బైబిల్ ఇస్తున్న సమాధానాన్ని పరిశీలిద్దాం.**

### ఖుర్ఆన్ ప్రకారం

### పాపాలు క్షమించబడాలంటే ఏమి చెయ్యాలి?

1. పాపాల విషయంలో పశ్చాతాపపడి తమ నడవడికను సంస్కరించుకున్న వారి పాపాలను అల్లాహ్ క్షమిస్తాడు.

ఎవరైతే మీ పాపాల విషయంలో పశ్చాతాప పడతారో మరియు తమ నడవడికను సంస్కరించుకుంటారో, తాము గోప్యంగా ఉంచిన సత్యాన్ని ప్రకటిస్తారో, అలాంటి వారిని నేను క్షమిస్తాను. నేను అమితంగా క్షమించేవాడను. అధికంగా కరుణించే వాడను.

**(ఖుర్ఆన్ 2 :160)**

2. పాపాల విషయంలో పశ్చాత్తాపపడి, విశ్వసించి సత్కార్యాలు చేసే వారి పాపాలను అల్లాహ్ పుణ్యాలుగా మారుస్తాడు.

ఎవరయితే తాము చేసిన పాపాల విషయంలో పశ్చాత్తాపపడి, విశ్వసించి సత్కార్యాలు చేయటం ప్రారంభిస్తారో అలాంటి వారి పాపాలను అల్లాహ్ క్షమించి వాటిని పుణ్యాలుగా మారుస్తాడు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడు, కరుణించేవాడును.

**(ఖుర్ఆన్ 25 :70)**

## బైబిలు ప్రకారం
## పాపాలు క్షమించబడాలంటే ఏమి చెయ్యాలి?

1. మనము ఇతరుల పాపములను క్షమించిన ఎడల దేవుడు మన పాపములను క్షమించును. (రక్త బలి అవసరం లేకుండానే)

మీరు మనుష్యుల అపరాధములను (పాపములను), క్షమించినట్లయితే దేవుడు మీ పాపాలను క్షమిస్తాడు.
**(మత్తయి 6 :13,14,15)**

పరలోకంలో ఉన్న మా తండ్రి మేము మాకచ్చియున్న ప్రతి వానిని మేము క్షమించు చున్నాము. కాబట్టి నీవు మా పాపాలను క్షమించుము. **(లూకా 11 :4)**

2. చేసిన పాపమునుగూర్చి దేవుని ఎదుట ఒప్పుకొని, పశ్చాత్తాపపడి, ప్రార్థించుట వలన దేవుడు మన పాపములను క్షమించును. (రక్త బలి అవసరం లేకుండానే)

ప్రార్థన చేయుట కొరకు దేవాలయమునకు వెళ్ళిన సుంకరి దూరంగా నిలుచుండి, ఆకాశము వైపు కనులెత్తుటకు ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు

– దేవా, పాపినైన నన్ను కరుణించు మని పలికెను. అతని (పరిశయ్యుని) కంటే ఇతడు (సుంకరి) నీతిమంతుడుగా తీర్చబడి తన ఇంటికి వెళ్ళెనని మీతో చెప్పుచున్నాను. **(లూకా 18 :13,14)**

ప్రజలు మోషే దగ్గరకు వచ్చి–మేము యెహోవాకును మరియు నీకును విరోధముగా మాట్లాడి పాపము చేసితిమి; యెహోవా మా మధ్య నుండి ఈ సర్పము లను తొలగించునట్లు ఆయనను వేడుకొనుమనిరి. **(సంఖ్యా 21 : 7, 8)**

ఇశ్రాయేలూ, నీ పాపము చేత నీవు కూలితివి గనుక నీ దేవుడైన యెహోవా వైపుకు తిరుగుము. మాటలు సిద్ధపరచుకొని యెహోవాయొద్దకు తిరుగుడి; మీరు ఆయనతో చెప్పవలసినదేమనగా మా పాపములన్నిటిని పరిహరింపుము; ఎడ్లకు బదులుగా నీకు మా పెదవుల నర్పించుచున్నాము; నీవంగీకరింపదగినవి అవే మాకున్నవి. **(హోషేయ 14 : 1,2)**

3. దేవుడు తాను కోరిన వాని పాపములను తన ఇష్టానుసారముగా క్షమిస్తాడు. (రక్త బలి అవసరం లేకుండానే)

యాకోబూ,... నీ పాపముల చేత నీవు నన్ను విసిగించితివి. నీ దోషముల చేత నన్ను ఆయాస పెట్టితివి. నేను నేనే నా చిత్తానుసారముగా నీ యతిక్రమములను తుడిచివేయుచున్నాను. నేను నీ పాపములను జ్ఞాపకము చేసుకొనను.

**(యెషయా 43 :22-25)**

4. పశ్చాతాపపడి మారుమనస్సు పొందిన వారి పాపములను దేవుడు క్షమిస్తాడు. (రక్త బలి అవసరం లేకుండానే)

నీనెవె పట్టణస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను. (నీనెవె పట్టణస్థులు ఘోర పాపులు)

**(యోనా 1 : 2)**

ఈ నీనెవె వారు తమ చెడు నడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తప్తుడై

వారికి చేయుదునని తాను మాట యిచ్చిన కీడు చెయ్యక మానెను. **(యోనా 3 : 10)**

నీనెవె పట్టణ ప్రజలు యోనా ప్రకటన విని మారు మనస్సు పొందిరి. **(మత్తయి 12 :41)**

5. పాప కార్యములను విడిచి దేవుని వైపు మరలిన వారి పాపములను దేవుడు క్షమిస్తాడు. (రక్త బలి అవసరం లేకుండానే).

మీ చేతులు రక్తముతో నిండియున్నవి. మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి. మీ దుష్క్రియలు నాకు కనబడకుండ వాటిని తొలగింపుడి. కీడు చేయుట మానుడి. మేలు చేయ నేర్చుకొనుడి.... మీ పాపములు రక్తమువలె ఎర్రనివైనను అవి హిమము వలె తెల్లబడును. కెంపు వలె ఎర్రనివైనను అవి గొర్రెబొచ్చు వలె తెల్లనివగును. **(యెషయా 1 : 16,17,18)**

6. దేవుడు పాపపరిహారం కొరకు బలులు కోరడం లేదు.

...బలులనైనను నైవేద్యములనైనను నీవు

కోరుటలేదు... దహన బలులనైనను, పాప పరిహారార్థ బలులనైనను నీవు తెమ్మనలేదు. **(కీర్తన 40 : 6)**

యెహోవా సెలవిచ్చిన మాట ఇదే–విస్తారమైన బలులు నాకేల? దహన బలులగు పొట్టేళ్ళను బాగుగా మేపిన దూడల కొవ్వును నాకు వెక్కస మాయెను. కోడెల రక్తమందైనను, గొఱ్ఱె పిల్లల రక్తమందైనను, మేక పోతుల రక్తమందైనను నాకు ఇష్టము లేదు. **(యెషయా1 : 11)**

నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను. దహనబలుల కంటే దేవుని గూర్చిన జ్ఞానము నాకిష్టమైనది. **(హోషేయ 6 :6)**

నీవు బలిని కోరువాడవుకావు కోరినయెడల నేను అర్పించుదును. దహనబలి నీకిష్టమైనది కాదు. **(కీర్తన 51 : 16)**

విరిగిన మనస్సే దేవునికిష్టమైన బలులు. దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు. **(కీర్తన 51 : 17)**

మరణకరమైన పాపాలు (వ్యభిచారం, నరహత్య, శకునము చెప్పుట, తల్లిదండ్రులను దూషించుట, మృగ సంయోగము,...) చేసిన వారు ధర్మశాస్త్రం ప్రకారం మరణశిక్ష అనుభవించినా అనుభవించక పోయినా మనస్ఫూర్తిగా పశ్చాత్తాపపడి దేవునితో క్షమాపణ కోరుకుంటే అతను చేసిన మరణకరమైన పాపాలు క్షమించబడతాయి.

నోట్ : **పూర్తి బైబిలులోని పాత నిబంధన లేదా క్రొత్త నిబంధనలలో పాపము చేసినప్పుడు ఘోరమైన పాపము (దైవేతర ఆరాధన)గాని, మరణకరమైన పాపాలు చేసినప్పుడు గాని,దేవుడు బలి ఇవ్వమన్నట్టుగా లేక దేవునికి బలి ఇచ్చినట్టుగా ఒక్క ఆధారమూ కూడా లేదు.**

**బైబిలు మరియు ఖుర్‌ఆన్ ప్రకారం మానవుడు చేసిన పాపాలు క్షమించబడాలంటే రక్త బలి అవసరం లేదు. కాని తమ పాపాలను ఒప్పుకొని, పశ్చాత్తాపపడి దేవునికి పాపా క్షమాపణకై ప్రార్థన చేసుకుంటే వాని పాపాలను దేవుడు క్షమిస్తాడు.**

## 4. మానవుడు జన్మత: పాపాన్ని కలిగి ఉన్నాడా?

**ఆదం, హవ్వాలు చేసిన పాపం సమస్త మానవాళికీ సంక్రమిస్తుందా?**

**ఖుర్‌ఆన్ ప్రకారం:**

బరువు మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు. దేనికై మానవుడు కృషిచేస్తాడో, అది తప్ప అతనికి మరొకటేది లభించదు. **(ఖుర్‌ఆన్ 53 : 38)**

ఆదం హవ్వాలు చేసిన పాపం సమస్త మానవాళికీ సంక్రమించిందని మానవులు జన్మత: పాపాన్ని కలిగి ఉన్నారని ఆ పాప క్షమాపణ కొరకు యేసు సిలువపై మరణించాడని నమ్ముకుంటే వారి పాపం క్షమించబడి నిత్య జీవాన్ని పొందుతారని క్రైస్తవులలో కొందరి విశ్వాసం.

**ఒక వేళ మానవుడు జన్మత: పాపియే అయితే!**

1. ఈ రోజే పుట్టిన పసిబాబు కూడాను పాపియే.

2. ఒకవేళ ఆ పసిబాబు చనిపోయినట్లయితే ఆ పసిబాబు యేసు సిలువ మరణాన్ని విశ్వసించ లేదు కాబట్టి నిత్యమరణం(నరకం)లోకి పోతాడు కదా?

యేసు ఎవరో కూడా తెలియని ఆ పసికందును, క్రైస్తవులు ప్రతిపాధించిన జన్మత: పాప సిద్ధాంతం ప్రకారం నరకానికి వెళ్ళుట న్యాయమా? ఇది సమంజసంగా ఉందా? ఒక్క సారి ఆలోచించండి!!

**ప్రపంచంలో అనేక లక్షల పసిపిల్లలు చనిపోతున్నారు. మరి వీరందరూ నరకవాసులేనా?**

**3. కానీ యేసు సువార్త ప్రకారం చిన్న పిల్లలు పరిశుద్ధులు. పరలోక రాజ్య నివాసులు.**

...యేసు - చిన్న పిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోకరాజ్యము ఈలాటివారిదని వారితో చెప్పి (పరలోక రాజ్యం చిన్న పిల్లలాంటి పరిశుద్ధులది). **(మత్తయి 19 : 13,14)**

**4. లోకంలోని ప్రజలు అందరూ పాపులు కాదు. నీతిమంతులు కూడా ఉన్నారు అని యేసు స్వయంగా తెలియజేస్తున్న ఈ క్రింది వాక్యం చదవండి.**

“రోగులకేగాని ఆరోగ్యం గలవాడికి వైద్యుడక్కర లేదుగదా. మారు మనసు పొందుటకై నేను పాపులను

పిలువ వచ్చితిని గాని, నీతిమంతులను పిలువ రాలేదని వారితో చెప్పెను." **(మత్తయి 9 : 12, 13)**

**5. ఒకవేళ ఆదాము పాపం తన సంతానానికి సంక్రమించింది అన్న సిద్ధాంతమే నిజమైతే ఆ పాపం అందరికన్నా ముందుగా ఆదాము యొక్క సొంత పుత్రుడైన హేబేలుకు కూడా సంక్రమించాలి కదా!**

కానీ, యేసువారు చెబుతున్నారు:

"నీతి మంతుడైన హేబేలు..." **(మత్తయి 23 : 35)**

**6. ఆదాము తప్పు చేస్తే ఆ పాపం వలన మానవజాతి మొత్తం పాపులే అనటం ఎంతవరకు సమంజసం?**

**ఉదా:** ఒక వ్యక్తి దొంగతనం చేస్తే అతని కుమారుణ్ణి, మనవడిని దొంగ అని పిలవటం, వారిని శిక్షించటం ఏ చట్టమైనా ఒప్పుకుంటుందా?

అలాగే ఆదం మరియు హవ్వాలు చేసిన పాపం మానవాళికి సంక్రమించింది అనడానికి బైబిల్లో ఏ ఆధారమూ లేదు. బైబిలు ప్రకారముగా ఒకరు చేసిన పాపము మరొకరికి సంక్రమించదు.

పాపము చేయువాడే మరణము నొందును; తండ్రి

యొక్క దోష శిక్షను కుమారుడు మోయుట లేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును. **(యెహెజ్కేలు 18 : 20)**

ఆ దినములలో–తండ్రులు ద్రాక్షకాయలు తినగా పిల్లల పళ్లు పులిసెనను మాట వాడుకొనరు.

ప్రతి వాడు తన దోషముచేతనే మృతినొందును; ఎవడు ద్రాక్షకాయలు తినునో వాని పళ్లే పులియును. **(యిర్మీయా 31: 29,30)**

**దేవుడు మానవులను నీతిమంతులుగానే పుట్టిస్తున్నాడు.**

ఏమనగా దేవుడు నరులను యథార్థ వంతులనుగా పుట్టించెను. **(ప్రసంగి 7 : 29)**

**గమనిక :** బైబిలు మరియు ఖుర్ఆన్ ప్రకారము ఆదాము మరియు హవ్వాల పాపము మానవాళికి సంక్రమించలేదు. మానవులు జన్మత: పాపాన్ని కలిగి ఉన్నారు అన్నది కల్పించబడిన విశ్వాసము. గోధుమల మధ్య విత్తబడిన గురుగు మాత్రమే. **వాస్తవానికి మానవుడు జన్మత: పాపి కాదు.**

## 5. యేసు మరణించకుండా సజీవముగా ఆరోహణ అవ్వడం.

### I. ఖుర్ఆన్ ప్రకారం:

వారు (యూదులు) మేము మర్యమ్ కుమారుడైన యేసు అనే దైవ ప్రవక్తను చంపాము అని అన్నారు. **నిశ్చయముగా వారు ఆయనను చంపనూ లేదు, సిలువపైకి ఎక్కించనూ లేదు.** కాని వారు ఆ విషయంలో భ్రమకు గురి చేయబడ్డారు...కాని అల్లాహ్ ఆయనను తనవైపునకు లేపుకున్నాడు. **(ఖుర్ఆన్ 4: 157,158)**

### II. బైబిలు ప్రకారం:

యేసు సిలువ మీద చనిపోలేదని బైబిల్‌లో అనేక లేఖనాలు ఉన్నాయి.

నీతి మంతుడు మొరపెట్టగా యెహోవా ఆలకించును వాని శ్రమలన్నింటి నుండి వానిని విడిపించును.

**(కీర్తనలు 34 :17)**

**నీతిమంతుడైన యేసుకు సిలువ మరణం అనే ఆపద వచ్చినప్పుడు తనను కాపాడమని దేవునికి మొరపెట్టారా? లేదా?**

"యేసు కొంత దూరం వెళ్ళి సాగిలపడి తండ్రీ! నీకు సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగిపోనిమ్ము అయినను ఇది నా ఇష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానివ్వు". **(మత్తయి 26 : 39-40)**

యెహోవా, దూరముగా నుండకుము. నా బలమా, నాకు త్వరపడి సహాయము చేయుము.

**(కీర్తన 22 : 19)**

...నా ప్రాణమును తప్పించుము. **(కీర్తన 22 :20)**

...నన్ను రక్షించుము. **(కీర్తన 22 : 21)**

నీతిమంతులు మొరపెడితే యెహోవా ఆలకిస్తాడు ఇది యెహోవా యొక్క చిత్తము. **(కీర్తన 34 : 17)**

దరిద్రుని ప్రాణమును విమర్శకు లోపరచువారి చేతిలోనుండి అతని రక్షించుటకై యెహోవా అతని కుడి ప్రక్కను నిలుచుచున్నాడు. **(కీర్తనలు 109 : 31)**

దీనుడైన యేసు యొక్క ప్రాణము రక్షిస్తానని వాగ్దానం చేసిన దేవుడు ఏమి చేశాడు?

గురుపోతుల కొమ్ములలో నుండి నన్ను రక్షించి నాకుత్తరమిచ్చియున్నావు. **(కీర్తనలు 22 : 21)**

గురుపోతుల కొమ్ములు సిలువకు సాదృశ్యం. గురుపోతుల కొమ్ముల నుండి నన్ను రక్షించావు అంటే సిలువ మరణం నుండి రక్షించావు అని యేసు అంటున్నారు.

శరీరధారియైయున్న దినములలో మహారోదనము తోను కన్నీళ్లతోను తన్ను మరణము నుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరించ బడెను. **(హెబ్రీయులు 5 : 7)**

యేసు ప్రార్థించారు, యెహోవా ఆలకించాడు. యెహోవా యేసును రక్షించాడు. యేసు ప్రాణాలు రక్షించబడ్డాయి, తప్పించబడ్డాయి.

పై లేఖనాల నెరవేర్పు చూడాలంటే యేసు జీవితంలో

జరిగిన సంఘటనలు క్రొత్త నిబంధనలో చూడాలి.

ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు. **(కీర్తనలు 34 : 20)**

**ఒక్క ఎముక కూడా విరగకుండా యేసు ప్రాణాలను రక్షిస్తానని యెహోవా దేవుడు అంటున్నాడు.**

ఈ లేఖనము క్రొత్త నిబంధనలో నెరవేరినట్లుగా చూడగలము.

– అతని యెముకలలో ఒక్కటైనను విరువబడదు అను లేఖనము నెరవేరునట్లుగా ఇది జరిగెను.

**(యోహాను 19 : 36)**

యెహోవా దేవుడు యేసుని చనిపోయినట్లుగా సైనికులకు కనబరిచారు. అక్కడ సైనికులు యేసు చనిపోయాడని భ్రమించారు. అలా అనుకోకుండా ఉన్నట్లయితే కాళ్ళను విరగగ్గొట్టేసి ఉండేవారు. ఒక్క ఎముకైననూ విరిగిపోదు అను లేఖనము నెరవేరేది. కాదు. యేసు చనిపోయాడని భ్రమించి యేసు కాళ్ళను విరగ్గొట్టలేదు లేఖనము నెరవేరింది ఒక్క ఎముకైననూ

విరగకుండానే రక్షించుకుంటాను అని యెహోవా అన్నాడు. తన వాగ్దానం ప్రకారం యేసును ఒక్క ఎముక కూడా విరగకుండా రక్షించుకున్నాడు.

**యేసు చనిపోలేదు అని మరొక లేఖనం ధృవ పరుస్తుంది.**

**యోనా లాంటి సూచక క్రియ చేస్తారని స్వయంగా యేసు వారే సాక్ష్యం ఇచ్చారు.**

వ్యభిచారులైన చెడ్డ తరము వారు సూచక క్రియను అడుగుచున్నారు. ప్రవక్త అయిన యోనాను గూర్చిన సూచక క్రియయే గాని మరి ఏ సూచక క్రియయైనను వారికి అనుగ్రహించబడదు. **(మత్తయి 12 :39)**

యోనా మూడు రాత్రింబగళ్ళు తిమింగిలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్ళు భూగర్భములో ఉండును.

**(మత్తయి 12 : 40)**

యోనాను గురించిన సూచక క్రియయే యేసు విషయంలో జరుగుతుంది అన్నారు.

**యోనా మూడు రాత్రింబగళ్ళు తిమింగిలం గర్భంలో సజీవంగా ఉన్నాడా? లేక చనిపోయి ఉన్నాడా?**

యోనా సజీవంగానే ఉన్నాడు. కాబట్టి యోనా ఏలాగు ఉండెనో ఆలాగే యేసు కూడాను మూడు రాత్రిం బగళ్ళు తొలపించిన సమాధిలో సజీవంగా ఉన్నాడు. అంతేకాని చనిపోయి లేడు అనునది వాస్తవం.

యేసు భూమి మీదకి వచ్చింది సిలువ మరణం పొందడం కోసము అని క్రైస్తవులు విశ్వసిస్తున్నారు. అయితే **దేవుడు యేసును పుట్టించడానికి, యేసు భూమి మీదకి రావడానికి గల కారణం ఏమిటి?**

సత్యమునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని; ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని.

**(యోహాను18 : 38)**

అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్ళని యెడల ఆధరణకర్త (ముహమ్మద్ ప్రవక్త – స.అ.సం) మీ వద్దకురాడు. ఆయన వచ్చి మిమ్ములను సర్వ

సత్యములోనికి నడిపించును; **(యోహాను 16 : 7,13)**

యేసు–నేనితర పట్టణములలోను దేవుని రాజ్య సువార్తను ప్రకటింపవలెను; ఇందు నిమిత్తమే నేను పంపబడితినని వారితో చెప్పెను. **(లూకా4: 43)**

**యేసును సిలువ వేయుట కొరకు పట్టుకొనక ముందే యేసు అంటున్న విషయం గమనించండి.**

చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణ ముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమ పరచితిని.

**(యోహాను 17 : 4)**

**యేసును యూదులు సిలువ వేయుట కొరకు పట్టుకొనక ముందే తనకిచ్చిన పనిని సంపూర్ణముగా నెరవేర్చాను అని అంటున్నారంటే తాను భూమి మీదకి వచ్చింది సిలువ మరణం కొరకు కాదని స్పష్టమవుతుంది.**

బైబిలు మరియు ఇస్లాం ప్రకారం యేసు సిలువపై చనిపోలేదు, దేవుడు యేసును సజీవంగా పైకి లేపుకున్నాడు. యేసు రెండవ రాకడ ఉంది.

**యేసు సిలువపై మరణించారు అని క్రైస్తవులు విశ్వసించడానికి గల కారణమైన ఒక వాక్యమును గురించి దాని వాస్తవికతను పరిశీలిద్దాం.**

**యేసు గొప్ప కేకవేసి ప్రాణం విడిచెను?**

యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను.

**(మత్తయి 27 : 50)**

అంతట యేసు గొప్ప కేకవేసి ప్రాణము విడిచెను.

**(మార్కు 15 : 37)**

బైబిలు ప్రకారం యేసు సిలువపై నుండి ఏలీ ఏలీ లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసి పడిపోయారు. ఆ దృశ్యాన్ని చూస్తున్న వారి ప్రకారం యేసు బిగ్గరగా కేక వేసి ప్రాణము విడిచెను అనుకున్నారు.

ఇక్కడ గమనించవలసిన అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే బిగ్గరగా కేక వేస్తే వినబడుతుంది. కాని **ప్రాణము విడిచింది ఎలా తెలుస్తుంది??** నిజానికి యేసు ప్రాణము విడిచారా లేక స్పృహకోల్పోయారా?

అనేక బైబిలు లేఖనాల ప్రకారం యేసు ప్రాణాలు విడవలేదు. యేసు ప్రాణాలు రక్షించబడ్డాయని ఉంది.

**ఉదాహరణకు :**

1. "నేను చావను. సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను. యెహోవా నన్ను కఠినముగా శిక్షించెను గాని ఆయన నన్ను మరణమునకు అప్పగించలేదు".

**(కీర్తనలు 118 : 17,18)**

**ఇలా అనేక లేఖనాల ఆధారంగా యేసు బిగ్గరగా కేక వేసి స్పృహ కోల్పోయాడే తప్ప ప్రాణము విడవలేదు. దేవుడు యేసు ప్రాణాలను రక్షించుకున్నాడు.**

**ఖుర్ఆన్ మరియు బైబిలు ప్రకారం యేసు మరణించకుండా సజీవముగా ఆరోహణ అయ్యారు.**

## 6. ముహమ్మద్ ప్రవక్త(స) పట్ల కలిగి ఉండ వలసిన విశ్వాసము అవశ్యమా?

బైబిల్లో ముహమ్మద్ ప్రవక్త (స) గురించి లేఖనాలు ఉన్నాయని ముస్లిములు చెప్పడానికి గల కారణం ఖుర్ఆన్‌లోని ఈ వాఖ్యమును పరిశీలించండి.

**ఈ సందేశహరుణ్ణి, చదువనూ వ్రాయనూ రాని ఈ ప్రవక్త (స)ను అనుసరించేవారికి (శాంతి కలుగుతుంది) అతని ప్రస్తావన వారి వద్ద వున్న తౌరాతు మరియు ఇంజీలు గ్రంథాలలో వ్రాయబడి లభిస్తుంది. అతను వారికి మంచిని ఆజ్ఞాపిస్తాడు, చెడు నుండి నిరోధిస్తాడు.**

**(ఖుర్ఆన్ 7 : 157)**

దీనికి సంబంధించి బైబిలును పరిశీలిస్తే...

మరియు నీవు దయచేసి చదువుమని చెప్పి, అక్షరములు తెలియనివానికి దానిని అప్పగించును. అతడు – అక్షరములు నాకు తెలియవనును.

**(యెషయా 29 : 12)**

ఈ లేఖనము ప్రవక్త ముహమ్మద్(స) వారి జీవితంలో నెరవేరింది. ప్రవక్త ముహమ్మద్(స) వారు ఒక నిరక్ష

రాస్యుడు. తను చదవటము కాని, వ్రాయటము కాని రానటువంటి ఒక ప్రవక్త. వారికి 40 సం॥ల వయసు ఉన్నపుడు వారు మక్కా నగరం ఆవల ఉన్నటువంటి హిరా గుహలో కూర్చొని నిజమైన దైవం గురించి ఆలోచిస్తూ ధ్యానంలో లీనమై ఉంటే అప్పుడు(జీబ్రియిల్) గాబ్రియల్ దైవదూత ప్రత్యక్షమై అన్నారు:

**"చదువు! నీ ప్రభువు (అల్లాహ్) పేరుతో, ఆయనే (సర్వాన్ని) సృష్టించాడు"!** **(ఖుర్ఆన్ 96 :1)**

గాబ్రియల్ దూత 'ఇఖ్ర' = చదువు అంటున్నారు, దానికి సమాధానంగా ప్రవక్త ముహమ్మద్(స) వారు 'మా అన బిఖారి' = నాకు చదవడం రాదన్నారు.

చూసారా! యెషయా గ్రంథములో చెప్పబడినటు వంటి లేఖనము ప్రవక్త ముహమ్మద్(స) వారి జీవితంలో నేరవేరింది.

**మోషే ప్రవక్తతో యెహోవా ఇలా వాగ్దానం చేశాడు:**

"వారి సహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారి కొరకు పుట్టించెదను". **(ద్వితి 18 :18)**

ఈ లేఖనములో రెండు విషయాలు మనకు కనబడుతున్నాయి.

1. వారి సహోదరులలో నుండి ఒక ప్రవక్తను పుంపుతాను అని యెహోవా సెలవిచ్చాడు.

2. ఆ ప్రవక్త నీ వంటి ఒక ప్రవక్త అంటే మోషే లాంటి ప్రవక్త అయ్యి ఉండాలి.

## 1. వారి సహోదరులు

వారు ఎవరు? వారి సహోదరులు ఎవరు?

**వారు** = అబ్రహాం యొక్క ఇద్దరు కుమారులలోని ఒక కుమారుడు అయిన ఇస్సాఖ్‌కు పుట్టిన యాకోబు సంతతి వారు (ఇశ్రాయేలీయులు).

**వారి సహోదరులు** = అబ్రాహాము వేరొక కుమారుడు అయిన ఇష్మాయేలు సంతతివారు (ఇష్మాయేలీయులు).

ఈ ఇష్మాయేలీయుల నుండే ప్రవక్త ముహమ్మద్(స) వారు రావటం జరిగింది.

## 2. నీవంటి ఒక ప్రవక్త

మోషేతో పోలికలున్న ఒక ప్రవక్తను ఇశ్రాయేలీయుల సహోదరుల నుండి దేవుడు పుట్టిస్తానని మోషే ప్రవక్తకు వాగ్దానం చేశాడు. ఆ రాబోయే ప్రవక్త కొరకు యేసువారి కాలంలోకూడా ఎదురు చూస్తున్నట్లుగా క్రొత్త నిబంధనా గ్రంథంలో మనకు కనబడుతుంది.

బాప్తిస్మం ఇచ్చు యోహానుని నీవెవరవు? అని తెలుసు కొనుటకు యూదులు మూడు ప్రశ్నలు అడిగారు. అవి

**1. నీవు ఏలియావా? 2. నీవు క్రీస్తువా?**

**3. నీవు ఆ ప్రవక్తవా? (యోహాను 1:19-25)**

యూదుల ప్రకారం ఏలియా, క్రీస్తు మరియు ఆ ప్రవక్త రానున్నారు. కాబట్టి ఈ ముగ్గురి కోసం ఎదురు చూస్తూ, ఈ ముగ్గురిలో నీవెవరవు అని ప్రశ్నించారు.

యేసు వారు చెప్తున్నారు.

**1. ఏలియా అంటే బాప్తిస్మం ఇచ్చు యోహాను**

"ఈ సంగతి నంగీకరించుటకు మనస్సు మీకుంటే రాబోవు ఏలియా యితడే(బాప్తిస్మం ఇచ్చు యోహాను)"

**(మత్తయి 11:14)**

## 2. క్రీస్తు అంటే యేసు

"ఆ స్త్రీ ఆయనతో క్రీస్తు అనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును, ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా యేసు – నీతో మాటాలాడుచున్న నేనే ఆయన నని ఆమెతో చెప్పెను"

**(యోహాను 4 : 25,26)**

## 3. ఆ ప్రవక్త అంటే ఎవరు?

ఏలియా తర్వాత యేసు తర్వాత రాబోయే ఆ ప్రవక్త మరెవరో కాదు ఇశ్రాయేలు సహోదరులైన ఇష్మాయేలీయుల నుండి వచ్చే మోషే లాంటి ప్రవక్త, ఆయనే అక్షరములు తెలియని ప్రవక్త ముహమ్మద్(స.అ.సం).

యేసు తన తర్వాత సర్వ సత్యములోనికి నడిపించే ఆదరణకర్త (ప్రవక్త ముహమ్మద్–స.అ.సం) వస్తారని స్పష్టమైన శుభవార్త అందజేసారు.

"అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను. నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్ళనియెడల ఆదరణకర్త మీ యొద్దకు రాడు; నేను

వెళ్లినయెడల ఆయనను మీ యొద్దకు పంపుదును! ఆయన వచ్చి, పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును!

**(యోహాను 16 :7-14)**

## యేసు వెళ్ళిన తర్వాత వచ్చే "ఆదరణకర్త" ఎవరు?

ఆదరణకర్త అంటే పరిశుద్ధాత్మ అని కొందరు ఆదరణకర్త అంటే ముహమ్మద్ ప్రవక్త(స.అ.సం) అని మరి కొందరి వాదన.

వాక్యాలను పరిశీలించి చదివితే ఆదరణకర్త అంటే పరిశుద్ధాత్మ కాదు ముహమ్మద్ ప్రవక్త(స.అ.సం) అని అనేక ఆధారాలు కనిపిస్తున్నాయి.

1. పరిశుద్ధాత్మ **ఒక శక్తి.**
2. ప్రవక్త ముహమ్మద్(స.అ.సం) **ఒక వ్యక్తి**

యేసు చెప్పిన ఆదరణకర్త ఒక శక్తియా? లేక ఒక వ్యక్తియా?

బైబిలు వాక్యాలలో పరిశుద్ధాత్మ గురించిన ప్రస్తావన వచ్చినప్పుడు "ఉన్నాడు, అని కాకుండా ఉన్నది" అని ఒక శక్తి గురించి వాడినట్లుగా కనిపిస్తుంది.

**ఉదాహరణకు :** ప్రభువు ఆత్మ నామీద "ఉన్నది".

**(లూకా 4 : 18)**

కాని యేసు ఆదరణకర్త గురించి చెప్పిన వాక్యాలను పరిశీలిస్తే **"రాడు, ఆయన, ఆయనను"** అనే పదాలు కనిపిస్తున్నాయి. ఈ పదాల ఆధారంగా ఆదరణకర్త అంటే శక్తి కానే కాదు, ఒక వ్యక్తి అని అర్థమవుతుంది.

**2.** "నేను వెళ్ళనిదే ఆదరణకర్త = ముహమ్మద్ ప్రవక్త (స.అ.సం) మీ వద్దకు రాడు.

ఆదరణకర్త అంటే యేసు వెళ్ళిన తర్వాతే రావాలి కాని యేసు భూమి మీద ఉన్న సమయంలో రాకూడదు అని ఈ వాక్యం ద్వారా అర్థమవుతుంది.

కాని యేసు భూమి మీద ఉన్నప్పుడు కూడాను పరిశుద్ధాత్మ భూమి మీదకు వచ్చేది.

**ఉదాహరణకు :** "యేసు బాప్తిస్మము పొంది, ప్రార్థన చేయుచుండగా ఆకాశం తెరువబడి పరిశుద్ధాత్మ పావురం రూపంలో ఆయన మీద వాలెను"

**(లూకా 3:22, యోహాను 1:32)**

కాని ముహమ్మద్ ప్రవక్త(స) యేసు భూమి మీద నుండి వెళ్ళిపోయిన దాదాపు 571 సంవత్సరాల తర్వాత వచ్చారు.

**3.** ఆదరణకర్తను పరిశుద్ధాత్మ అని భ్రమించడానికి గల కారణం.

ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును.

**(యోహాను 16:13)**

**ఆయన అనగా ఆత్మ అని వాక్యములో ఉండడం వలన ఆత్మ అంటే పరిశుద్ధాత్మ అని అది ఒక శక్తి అని భావించారు. కాని బైబిల్‌ని పరిశీలిస్తే ప్రవక్తలను ఉద్దేశించి కూడాను ఆత్మ అని వ్రాయబడడం జరిగింది.**

**ఉదాహరణకు :** "ప్రియులారా; అనేకులైన అబద్ధ **"ప్రవక్తలు"** లోకములోనికి బయలువెళ్ళి యున్నారు గనుక **ప్రతి ఆత్మ (ప్రవక్త)ను నమ్మక, ఆయా ఆత్మ (ప్రవక్త) లు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి"**

**(1 యోహాను 4:1)**

**పై వాక్యములో "ప్రవక్త" అనే పదానికి పర్యాయ పదంగా "ఆత్మ" అనే పదం బైబిలులో వ్రాయడం జరిగింది.**

ప్రతి **ఆత్మను** నమ్మక = ప్రతి **ప్రవక్తను** నమ్మక

**(యోహాను 16 :13) వాక్యములోని**

ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ=ఆయన అనగా సత్యస్వరూపియైన ప్రవక్త అని అర్థం.

కాబట్టి సర్వసత్యములోనికి నడిపించే ఆ ఆత్మ పరిశు ద్ధాత్మ కాదని ముహమ్మద్ ప్రవక్త (స.అ.సం) గురించి అని పై పరిశీలన ద్వారా స్పష్టంగా తెలిసింది.

4. "నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన **వేరొక ఆదరణకర్తను,**

అనగా సత్యస్వరూపియగు (ప్రవక్త) ఆత్మను మీకు అనుగ్ర హించును". (యోహాను 14 :16)

**వేరొక ఆదరణకర్త** అంటే ఒకటి కన్నా ఎక్కువ ఆదరణకర్తలుండాలి. కనీసం ఇద్దరు ఉండాలి. ఇది పరిశుద్ధాత్మ అయితే ఇద్దరు పరిశుద్ధాత్మలు ఉన్నారా? లేరే!

వేరొక ఆదరణకర్తను అనుగ్రహించును. వేరొక ఆదరణకర్త అంటే వేరొక ప్రవక్త అని అర్థం. మరి మొదటి ఆదరణకర్త ఎవరు? ఎవరో కాదు. యేసే మొదటి అదరణకర్త.

ఆదరణకర్త అంటే ఫుట్‌నోట్‌లో ఉత్తరవాది అని ఉంది.

"యేసు క్రీస్తు అను **ఉత్తరవాది** తండ్రియొద్ద మనకున్నాడు" (1 యోహాను 2:1)

యేసు క్రీస్తు అను ఉత్తరవాది అనగా యేసుక్రీస్తు అను ఆదరణకర్త అని ఉంది. యేసు క్రీస్తు ఎవరు? మొదటి ఆదరరణకర్త.

వేరొక ఆదరణకర్త ఎవరు? మరెవరో కాదు. చిట్ట చివరి ప్రవక్త అయిన ముహమ్మద్ (స.అ.సం) వారు.

యేసు ఎవరు? ఒక శక్తియా? లేక ఒక వ్యక్తియా? యేసు రక్తమాంసాలతో, ఎముకలతో కూడుకున్నటు వంటి ఒక వ్యక్తి. అలాగే రాబోవు ఆ వేరొక ఆదరణకర్త కూడాను రక్తమాంసాలు, ఎముకలతో కూడుకున్నటు వంటి ఒక వ్యక్తి అయ్యి ఉండాలి.

**వేరొక ఆదరణకర్త అంటే పరిశుద్ధాత్మ కాదని ముహమ్మద్ (స.అ.సం) వారే అని పై పరిశీలన ద్వారా స్పష్టంగా తెలిసింది.**

**ఇంకా ముహమ్మద్ ప్రవక్త (స.అ.సం) వారి పేరు నేరుగా బైబిల్లో కనిపిస్తుంది. ఇది ఆశ్చర్యంగా ఉంది కదూ! అయితే ఈ క్రింది వాక్యం చూడండి.**

"హిక్కో హిక్కో లికుల్లి ముహమ్మదిమ్" **(హిబ్రూ బైబిలు సాంగ్స్ ఆఫ్ సోలోమాన్-పరమగీతములు 5 :16)**

సాంగ్స్ ఆఫ్ సోలోమాన్ గ్రంథాన్ని తెలుగులో పరమ గీతములు అంటారు. దీని యొక్క ఒరిజినల్ టెక్స్ట్

హెబ్రూ భాషలో ఉంది. ఇమ్ అంటే గౌరవ వాచకం, 'ముహమ్మదిమ్' అంటే ముహమ్మద్‌గారు, ముహమ్మద్ (స.అ.సం) యొక్క ప్రస్తావన, పేరుతో సహా ఈ వాక్యంలో ఉంది.

## బైబిలు హెచ్చరిక !

## ఆ ప్రవక్త మాట వినని వారు సర్వనాశనమగుదురు

"మోషే ఇట్లనెను–ప్రభువైన దేవుడు నా వంటి యొక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టించును, ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను. ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో ఉండకుండ సర్వ నాశనమగుననెను. **(అపోస్తులు 3 :22, 23)**

నేటి క్రైస్తవులు యేసును గురించి పాత నిబంధన లేఖనాలలో యేసు అనే పేరు లేకపోయినా యేసును విశ్వసిస్తున్నారు. మరి ముహమ్మద్ ప్రవక్త (స.అ.సం) ప్రస్థావన ఆయన పేరుతో సహా హెబ్రూ బైబిలులో ఉంది. బర్నబాస్ బైబిలులో ముహమ్మద్ ప్రవక్త

(స.అ.సం) వస్తారని, ముహమ్మద్ అనే పేరుతో సహా సువార్తలు ఉన్నాయి. మీరు చదివే బైబిల్లో లేఖనాలు అన్నీ ముహమ్మద్ ప్రవక్త (స.అ.సం) కు మాత్రమే కచ్చితంగా నిర్ధారిస్తున్నాయి. ఇన్ని ఆధారాలు సత్యాలుగా కనిపిస్తున్నా ముహమ్మద్ ప్రవక్తను విశ్వసించి అనుసరించకపోతే సర్వ సత్యము నుండి తొలగి పోయినట్లే. సర్వ సత్యము నుండి తొలిగినవాడు నిత్య మరణానికి వెళతాడు. ఎందుకంటే యేసు చెప్పిన క్రింద వాక్యాన్ని పరిశీలించండి.

సత్య స్వరూపి అయిన ఆత్మ (ప్రవక్త) వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును; ఆయన తానంతట తానే యేమియు బోధింపక వేటిని వినునో వాటిని బోధిస్తాడు. **(యోహాను 16 : 13)**

**గమనిక :** ముహమ్మద్ ప్రవక్త(స.అ.సం) ను యేసు తర్వాత వచ్చిన చిట్టచివరి ప్రవక్తగా విశ్వసించి ఆయన బోధనల ప్రకారముగా జీవించిన వారికి ఇహ పరలోకాలలో సాఫల్యం లభిస్తుంది.

**నోట్ :** ప్రియ చదువరి, ఖుర్ఆన్ మరియు బైబిలు గ్రంథ వాక్యాల ఆధారంగా సంమాంతర విషయాల గురించి వ్రాయబడిన ఈ చిరు పుస్తకం పరిశీలన ద్వారా దేవుడు స్పష్టపరచిన విశ్వాసాలు.

**1.** దేవుడు త్రిత్వం, త్రియేకం కాదని, అల్లాహ్ అద్వితీయుడు; అంటే ఒకే ఒక్క దైవం రెండు లేదా మూడవ వాడిగా మారని వాడని. బైబిలు మరియు ఖుర్ఆన్ వెలుగులో స్పష్టమయినది.

**2.** యేసు దేవుడు కాదని, దేవుని కుమారుడు కూడా కాదని, యేసు దేవుని క్రీస్తు అని దేవుని ప్రవక్త అని స్పష్టమయినది.

**3.** మానవుడు జన్మత: పాపి కాదని, మానవుడు జన్మత: పరిశుద్ధుడే అని స్పష్టమయినది.

**4.** పాప పరిహారం కొరకు బలులుగాని, రక్తంగాని తప్పనిసరి కాదని, కాకపోతే పాప పరిహారానికి పశ్చాత్తాపం మరియు ప్రార్థన తప్పనిసరిగా అవసరం అని అర్థమయ్యింది.

**5.** యేసు సిలువపై మరణించలేదని, యేసును దేవుడు సజీవముగా పైకి లేపుకున్నాడని స్పష్టమయినది.

**6.** బైబిలులో ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ప్రస్థావన ఉందని, ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) యేసు తర్వాత వచ్చిన 'ఆ ప్రవక్త అని' స్పష్టముగా సత్యం బయట పడింది. ఆయనను విశ్వసించి అనుసరిస్తేనే నిత్య జీవం ఉందని అర్ధమయ్యింది.

దేవుడు త్రిత్వం, త్రియేకం, యేసు దేవుడు, దేవుని కుమారుడు, మానవుడు జన్మత: పాపి అని యేసు సిలువపై మరణించారనే లేఖన విరుద్ధ విశ్వాసాలు కలిగి ఉండడం అవిశ్వాసమవుతుంది. ఇలాంటి విశ్వాసాలు కలిగి ఉండడం పాపమని బైబిలు మరియు ఖుర్ఆన్ తెలియజేస్తున్నాయి.

విశ్వాస మూలము కానిది యేదో అది పాపము.

**(రోమా 14 : 23)**

పాపము వలన వచ్చు జీతము మరణము.

**(రోమా 6 : 23)**

ఇలాంటి లేఖన విరుద్ధ విశ్వాసాలు కలిగి ఉండడమే పాపమనబడును. పాపము వలన నిత్య మరణము వస్తుంది.

**ప్రవక్త ముహమ్మద్(స.అ.సం) వారిని అనుసరించటం వల్ల కలిగే లాభం.**

**ప్రవక్తా! నీవు ప్రజలకు ఇలా చెప్పు :** "మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను (ముహమ్మద్-స) అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడు, అనన్యంగా కరుణించే వాడును."

**(ఖుర్ఆన్ 3 : 31)**

(ఇప్పటికైనా) వారు అల్లాహ్ వైపునకు మరలరా? క్షమించు అని ఆయనను వేడుకోరా? అల్లాహ్ అమితంగా మన్నించేవాడు, కరుణించేవాడూను.

**(ఖుర్ఆన్ 5 : 74)**

ఇక ఈ ప్రజలు అల్లాహ్‌కు విధేయత చూపే విధానాన్ని ఇస్లామ్‌ను వదిలిపెట్టి మరొక విధానాన్ని దేన్నయినా కోరుతున్నారా ఏమిటి? వాస్తవంగా భూమి ఆకాశాలలో

ఉన్న సకల వస్తువులు ఇష్టం ఉన్నా ఇష్టం లేకపోయినా అల్లాహ్ విధేయతకు కట్టుబడి ముస్లిమ్‌లై ఉన్నాయి. ఆయన వైపుకే అంతా మరలిపోవలసి ఉంది.

**(ఖుర్ఆన్ 3 : 83)**

**సోదరులారా రండి.**

**దైవ విధేయులు(ముస్లిమ్)గా మారండి.**

**చదవండి.**

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్ హదుఅన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.**

నేను సాక్ష్యమిస్తున్నాను. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దైవం లేదని మరియు నేను సాక్ష్యం ఇస్తున్నాను ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క దాసుడు మరియు ప్రవక్త అని.

ఓ అల్లాహ్ సత్య ధర్మాన్ని తెలుసుకొని విశ్వసించి ఆచరించే భాగ్యాన్ని అందరికీ ప్రసాదించు.

**ఆమీన్...**

UIRC సంస్థ నుండి వెలువడిన వీడియో డి.వి.డిలు
మరియు ప్రసంగాల పుస్తకములు

వక్త : Br. Shafi MSW
President, UIRC

1. వ్యక్తిత్వ వికాసం విద్యార్థుల కొరకు.

2. నేను, నా లక్ష్యం?

3. నేను నాకు శత్రువునా? లేక మిత్రుడినా?

4. యేసు సిలువ పై మరణించారా?

ఖుర్ఆన్ మరియు బైబిలు వెలుగులో (Debate)

| Speaker | Speaker |
|---|---|
| Pastor Abraham Kakileti | Br. Shafi MSW |
| Covenent Christian Fellowship | President UIRC |

5. క్రీస్తు సిలువపై చనిపోయారా?

ఖుర్ఆన్ మరియు బైబిలు వెలుగులో (Debate)

| Speaker | Speaker |
|---|---|
| Pastor K. Joseph Edwards | Br. Shafi MSW |
| Jesus Prayer House Church | President UIRC |

6. ఇస్లాం మరియు క్రైస్తవ్యంలో **సమాంతర విషయాలు.**

7. **యేసు ఎవరు?** ఖుర్ఆన్ మరియు బైబిలు వెలుగులో

8. **బైబిలులో ముహమ్మద్(స)**

9. ఖుర్ఆన్ మరియు బైబిలు ఏకాభిప్రాయంలో
**యేసు శిలువ వాస్తవాలు.**

10. **పాపము,పరిహారము, రక్షణ**

11. **యేసు బోధనలలో దేవుడు ఎవరు?**
ఖుర్ఆన్ మరియు బైబిలు వెలుగులో

12. **రక్షకుడు ఎవరు?**
ఖుర్ఆన్ మరియు బైబిలు వెలుగులో

13. **యేసు పట్ల విశ్వాసం (3 కాలాలలో)**
ఖుర్ఆన్ మరియు బైబిలు వెలుగులో

14. **ఇస్లాం పై అపార్థాలు మరియు యదార్థాలు**

15. **యేసు పరిశుద్ధుడు.**
బైబిలు ప్రకారమా? లేక ఖుర్ఆన్ ప్రకారమా?

**16.** దేవుని రాజ్యానికి వారసులు ఎవరు?
ఖుర్ఆన్ మరియు బైబిలు వెలుగులో

**17.** సిలువ వరమా?

**18.** ప్రభువు ఎవరు?

**19.** దేవుని ప్రణాళికలో ఇష్మాయేలు (అలై.స)

**20.** పౌలు దృష్టిలో దేవుడు ఎవరు?

**21.** క్రైస్తవుల మరియు ముస్లిముల మధ్య ఐక్యత ఎలా సాధ్యం?

**22.** సువార్త ?

**23.** అల్లాహ్‌కి దీని సల్తనత్ కె వారిస్ కౌన్?
బైబిలు ఔర్ ఖుర్ఆన్‌కి రోష్నీ మే **(ఉర్దూ)**

**24.** ఖుర్ఆన్ మరియు బైబిల్లో దేవుని ఏకత్వం.

వక్త : Br. Siraj Ur Rehman

General Secretary UIRC

1. హిందుత్వము, క్రైస్తవ్యం మరియు ఇస్లాంలో దైవభావన.
2. మనమంతా ఒక్కటే, మనందరి దేవుడు ఒక్కడే.
3. శాంతి సంస్థాపన ఎలా సాధ్యం?
4. ప్రపంచ శాంతి ఎలా సాధ్యం? (Simposium)
5. ఖుర్ఆన్ మరియు గీత, బైబిలు వెలుగులో మరణానంతర జీవితం.
6. సామాజిక రుగ్మతలు-ధార్మిక గ్రంథాల పరిష్కారం.
7. ఇస్లాం మరియు హిందుత్వంలో సమాంతర విషయాలు.
8. ధార్మిక గ్రంథాల వెలుగులో దేవుడు ఎవరు?
9. హిందు, ముస్లింల ఐక్యత ఎలా సాధ్యం?
10. హిందూమత్, ఈసాఇయత్ ఆవుర్ ఇస్లాం మే ఖుదాక తసవ్వుర్ (ఉర్దూ)
11. జిహాద్ మరియు ఉగ్రవాదం

12. ఒకే మతం, ఒకే కులం మరియు ఒకే దేవుడు మానవుడి కోసం
13. మానవాళికి ముక్తి మార్గం
14. ప్రధాన ధర్మ గ్రంథాలలో దైవం
15. హిందుత్వం మరియు ఇస్లాంలో దేవుని పై సరైన విశ్వాసం
16. దైవం గురించి సరైన అవగాహన
17. మానవ జీవిత లక్ష్యం?
18. హైందవ మత గ్రంథాలలో ముహమ్మద్ ప్రవక్త (స) ప్రస్తావన
19. బహుదైవాల వాస్తవికత
20. యుగాంతం
21. జీవహింస
22. ముక్కలైన మానవ సమాజాన్ని సమైక్య పరచడం ఎలా?
23. ఇస్లాం నవీనమా? సనాతనమా?
24. ఇస్లాం మరియు హిందుత్వంలో సారూప్యతలు.
25. హృదయాల విజేత ముహమ్మద్ (స)